AKSHARA TODAY
అక్షరటుడే
TOWARDS... TRUTH. TRUST. TREND
www.aksharatoday.in

ఓటర్ల జాబితా అయోమయం



మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

4-1-2026 NIZAMABAD / KAMAREDDY PAGES - 2

నిజామాబాద్ శివారులో అర్సపల్లిలో గల ప్రభుత్వ భూమిలో మళ్లీ అక్రమ నిర్మాణాలు మొదలయ్యాయి. సర్వే నంబర్ 249లో కొందరు అక్రమార్కులు ఓ మాజీ కార్పొరేటర్ సాయంతో ఇళ్ల నిర్మాణాలను చేపడుతున్నారు. గతంలో ఈ సర్వే నంబర్‌లో నిర్మాణాలు చేపట్టగా.. రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ భూమిగా తేల్చారు. అనంతరం హద్దులు ఫిక్స్ చేసి కట్టడాలను నిలిపివేయించారు. తిరిగి అధికారులు పట్టించుకోకపోవడంతో మళ్లీ అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు తెలుస్తోంది.

– అక్షరటుడే, నిజామాబాద్

సర్వే నం. 249లో మళ్లీ అక్రమ నిర్మాణాలు..

నిజామాబాద్ నార్త్ మండలంలోని సర్వే నంబర్ 249లో మొత్తం 1,581 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి గతంలో కొందరు ఇళ్లు నిర్మించారు. దీంతో అప్పట్లో ఆరో టౌన్ పోలీసులు 13 మందిపై కేసు నమోదు చేశారు. క్షేత్రస్థాయిలో సర్వే జరిపి ఇళ్లు నిర్మించిన వారికి నోటీసులు ఇచ్చారు. అయితే ఈ మొత్తం వ్యవహారం వెనుక అధికార పార్టీలో ఉన్న ఓ మాజీ కార్పొరేటర్ హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. అతగాడి అండదండలతోనే తాజాగా కొందరు డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మిస్తున్నట్లు సమాచారం. సదరు మాజీ కార్పొరేటర్ నకిలీ దస్త్రాలను సృష్టించి 249 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమిని పేదలకు విక్రయించాడు. వాటి ఆధారంగానే పలువురు నిర్మాణాలు పూర్తి చేశారు.

మాజీ కార్పొరేటర్ అండదండలు..

గత కొద్దిరోజులుగా అధికారులెవరూ అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో తిరిగి అక్రమ నిర్మాణాలు మొదలు పెట్టినట్లు సమాచారం. మరో వైపు మాజీ కార్పొరేటర్ అండదండలు అందించడమే కాకుండా.. డబుల్ బెడ్‌రూం ఇళ్ల కింద ఆర్థిక సహాయం అందించేలా చూస్తానని వారికి హామీ ఇవ్వడం కొసమెరుపు. వాస్తవానికి ప్రభుత్వ భూమిలో నిర్మించే ఇళ్లకు రెండు పడక గదుల ఇళ్ల స్కీం వర్తించదు. అయినప్పటికీ సదరు మాజీ ప్రజాప్రతినిధి అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారికి అండదండలు అందించడం గమనార్హం.

> అధికార పార్టీ నేత అండదండలు
> చోద్యం చూస్తున్న అధికారులు

కళ్లు మూసుకున్న అధికారులు

ప్రభుత్వ భూమిలో తిరిగి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. అధికార పార్టీ మాజీ కార్పొరేటర్ ఓ మైనారిటీ నేతకు అత్యంత సన్నిహితంగా ఉండడంతో అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. వాస్తవానికి సాధారణ ప్రజలు అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకునే అధికారులు ఇక్కడ కనీసం పట్టించుకోవడం లేదు. గతంలో హడావుడి చేసి కేసులు నమోదు చేసినా.. తాజాగా కేసు అటకెక్కించారు. కేసును సైతం నీరు గార్చినట్లు సమాచారం. అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

జేసీఐ ఇందూర్ అధ్యక్షుడిగా జైపాల్ కాలే

అక్షరటుడే, ఇందూరు: జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ (జేసీఐ) ఇందూర్ 26వ అధ్యక్షుడిగా జైపాల్ కాలే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం నగ రంలో జరిగిన జేసీఐ సమావేశంలో జైపాల్‌ను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి, పూర్వాధ్యక్షుడు కె.మనోజ్ కుమార్ పేర్కొన్నారు. అదేవిధంగా జేసీఐ కార్యదర్శిగా తిరునగరి తేజస్విని ఎన్నికయ్యారని పేర్కొన్నారు. అనంతరం జేసీఐ ఇందూర్ నూతన అధ్యక్షుడు జైపాల్ కాలే మాట్లాడుతూ.. నగరంలో జేసీఐ ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న జేసీఐ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఎంత ఒత్తిడి ఉన్నా ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దు

అక్షరటుడే, ఇందూరు: ఎంత ఒత్తిడి ఉన్నా ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా సూచించారు. ఆర్యవైశ్య పట్టణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కన్యకా పరమేశ్వరి ఆలయంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరోగ్యం బాగుంటేనే జీవితంలో అన్నీ సాధించే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. నగరవాసులంతా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. వైశ్యుల్లో కూడా అనేకమంది పేదలు ఉన్నారని, వారందరికీ ఇళ్లు ఇప్పించే బాధ్యత తనదని చెప్పారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు ధన్‌పాల్ శ్రీనివాస్ గుప్తా, ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముక్కా దేవేందర్ గుప్తా, నాగరాజు గుప్తా, లాభిశెట్టి శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి 288 గజాల స్థలం రాసిచ్చిన సర్పంచ్..

అక్షరటుడే, ముప్కాల్: సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధిస్తే.. గ్రామంలో మార్కండేయ మందిరం నిర్మాణానికి స్థలం ఇస్తామని మాటిచ్చారు. ఈ మేరకు సర్పంచ్‌గా గెలిచిన తర్వాత మాట నిలబెట్టుకున్నారు. ముప్కాల్‌లో సర్పంచ్‌గా కొమ్ముల సాయవ్వ శ్రీనివాస్ పోటీ చేశారు. ఈ మేరకు తాను గెలిస్తే మార్కండేయ మందిరానికి స్థలం ఇస్తానని మాటిచ్చారు. ఎన్నికల్లో ఆమె విజయం సాధించారు. ఇచ్చిన హామీ ప్రకారం 288 గజాల స్థలం ఆలయానికి అందజేశారు. కార్యక్రమంలో పద్మశాలి మండల అధ్యక్షుడు మాజీ ఉప సర్పంచ్ బ్రహ్మదండి సువర్ణ లింగం, మూడు పంతల అధ్యక్షులు రాంకిషన్, లక్ష్మీరాజ్యం చిల్క సుదర్శన్, ఉప సర్పంచ్ బ్రాహ్మదండి చిన్నయ్య, జిల్లా పద్మశాలి సంఘం సభ్యుడు గురుడు దయానంద్, జక్కుల జీవన్, గంగాధర్, శ్రీనివాస్, వెంకటరమణ పాల్గొన్నారు.

చైనామాంజాతో హాని జరిగితే బాధ్యులపై క్రిమినల్ కేసులు: సీపీ

అక్షరటుడే, నిజామాబాద్ సిటీ: చైనా మాంజాతో ఎవరికైనా హాని కలిగితే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీపీ సాయిచైతన్య హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని ప్రజలకు సీపీ సాయిచైతన్య ఈ సందర్భంగా సూచనలు చేశారు. చైనామాంజా కారణంగా మనుషులతో పాటు పక్షులు, పశువులకు ప్రమాదం జరుగుతుందన్నారు. ఈ చైనామాంజా కారణంగా ఎవరైనా వ్యక్తులకు ప్రాణ హాని కలిగితే సంబంధిత చైనామాంజా వినియోగించిన, విక్రయించిన వారిపై క్రిమినలు కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. కొంతమంది ఇప్పటికే హైదరాబాద్ నుంచి నిజామాబాద్‌కు చైనామాంజా తరలించినట్లు పోలీసులకు సమాచారం ఉందని సీపీ తెలిపారు. ముందుగానే సదరు వ్యక్తులు వెంటనే తమవద్ద ఉన్న చైనామాంజాను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాలని లేదా కాల్చివేయాలన్నారు. చైనామాంజా నిల్వ ఉంచినా.. విక్రయిస్తున్నా.. వారి వివరాలు పోలీసులకు అందజేయాలని కోరారు. వివరాలిచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

ఎంపీ అర్వింద్ సమక్షంలో బీజేపీలో మాజీ కార్పొరేటర్ చేరిక

అక్షరటుడే, ఇందూరు: ఎంపీ అర్వింద్ సమక్షంలో నిజామాబాద్ మాజీ కార్పొరేటర్ బీజేపీలో చేరారు. బీఆర్ఎస్‌కు చెందిన 16వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పంచరెడ్డి సురేష్ హైదరాబాద్‌లో ఎంపీని కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు ఎంపీ అర్వింద్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అర్వింద్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీజేపీలో చేరుతున్నారన్నారు. అనంతరం పంచరెడ్డి సురేష్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ జనాకర్షక పథకాలు, అలాగే నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడైన బీజేపీలో చేరానన్నారు. సంక్రాంతి తరువాత నా అనుచరులు పార్టీలో చేరతారని చెప్పారు.

మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

అక్షరటుడే, ఆర్మూర్: మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ గౌడ్ సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆదివారం ఆర్మూర్ పట్టణంలో ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులకు డ్రంకన్ డ్రైవ్‌పై అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించుని డ్రైవింగ్ చేయకూడదని ఎస్‌హెచ్‌వో సూచించారు. యూనిఫామ్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని వివరించారు. ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేసి జరిమానాతో పాటు కఠినచర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై రఘుపతి, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

పీసీసీ చీఫ్‌ను కలిసిన ఆర్మూర్ నేతలు

అక్షరటుడే, ఆర్మూర్: పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను ఆదివారం కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వినయ్ కుమార్ రెడ్డి నాయకులు కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, నాయకులు ఖాందేశ్ శ్రీనివాస్, పండిత్ పవన్, జిమ్మీ రవి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి పట్టుకున్న పోలీసులు.. అభినందించిన ఎస్పీ

అక్షరటుడే, కామారెడ్డి: జిల్లావ్యాప్తంగా నేరాల నియంత్రణ, ప్రజల భద్రత లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన 'ఆపరేషన్ కవచ్' కార్యక్రమం సత్ఫలితాలనిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా అంతర్రాష్ట్ర దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు తగ్గుదల, గంజాయి రవాణా వంటి కార్యకలాపాలను అరికట్టడంతో పాటు జిల్లాలో నేరాలను అదుపులోకి తీసుకువస్తున్నారు. పోలీసులు రాత్రి వేళల్లో జిల్లావ్యాప్తంగా వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. 'ఆపరేషన్ కవచ్'లో భాగంగా దేవునిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని నర్సన్నపల్లి చౌరస్తా వద్ద రాత్రి సమయంలో పోలీస్ బృందం అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని సోదా చేస్తున్నారు. అనుమానిత వాహనాల ధ్రువపత్రాలను పరిశీలిస్తున్నారు. కామారెడ్డి నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆటోను ఆపి అనుమానంతో పూర్తిగా తనిఖీ చేయగా అందులో కనిపెట్టకుంటా దాచిన గంజాయిని పోలీసులు గుర్తించారు. వెంటనే ఆటోలో గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని పట్టుకొని దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో అప్పగించి వారిపై కేసు నమోదు చేశారు. తీవ్రమైన చలిలోనూ విధులు నిర్వహిస్తూ అప్రమత్తతతో వ్యవహరించి గంజాయి రవాణా చేస్తున్న నేరస్తులను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన దేవునిపల్లి ఏఎస్సై నర్సయ్య, ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లు సుబ్బారెడ్డి, రెడ్డి నాయక్, సంతోష్, బలరాం, దేవునిపల్లి హోంగార్డు భూపతిలను ఎస్పీ అభినందించి క్యాష్ రివార్డుతో సత్కరించారు.

సిద్ధాపూర్ రిజర్వాయర్ పనులను పరిశీలించిన పోచారం

అక్షరటుడే, బాన్సువాడ: వర్ని మండలంలోని సిద్ధాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనుల పురోగతిని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. రిజర్వాయర్ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులను నిర్ణీత గడువులో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నాణ్యతలో రాజీ పడొద్దని.. ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే పోచారం ఆదేశించారు. రైతులకు సాగునీటి ప్రయోజనం చేకూరేలా పనులు చేపట్టాలని సూచించారు. బాన్సువాడ మండలం కోనాపూర్, హన్మాజీపేట్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ గిరిజన బాలికల గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనుల పురోగతిని పోచారం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. విద్యార్థినులకు మెరుగైన వసతులు కల్పించేలా పనులు వేగవంతం చేయాలని, భవన నిర్మాణం నాణ్యతతో కూడి ఉండాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో మార్మోగిన అయ్యప్ప నామస్మరణ..

అక్షరటుడే, ఎల్లారెడ్డి: స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో ఎల్లారెడ్డి పట్టణం మార్మోగింది. పట్టణంలోని సిద్ది ప్రకాష్ స్వామి ఇంట్లో ధర్మశాస్త్ర పడి పూజను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీను గురుస్వామి ఆధ్వర్యం లో.. వేద పండితులు ప్రణయ్ జోషి పంతులు పూజను శాస్త్రోక్తంగా నవవిధ అభిషేకాలు, పుష్పార్చన, భజన, కలశ పూజ ఆచరించారు. అనంతరం పదునెట్టంబడి పడిని పూలతో అలంకరించి, మెట్ల పూజను భక్తి ప్రపత్తుల తో నిర్వహించారు. అయ్యప్ప స్వామికి 11 రకాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. పదు నిట్టంబడిపై కర్పూర జ్యోతి వెలిగించిన సమయంలో స్వామియే శరణం అయ్యప్ప అనే నామస్మరణతో మార్మోగింది. అయ్యప్ప భజన పాటలతో స్వాములు భక్తి పారవశ్యంతో నృత్యాలు చేస్తూ, పేటతుల్లి ఆడారు.

ఝాన్సీకి ప్రతిభా పురస్కారం

అక్షరటుడే, నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రానికి చెందిన సురుకుట్ల ఝాన్సీకి సావిత్రిబాయి పూలే ప్రతిభా పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో సావిత్రిబాయి పూలే రాష్ట్రస్థాయి ప్రతిభ పురస్కారాలను అందజేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉత్సవ కమిటీ సావిత్రిబాయి పూలే ఫౌండేషన్, బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం సంయుక్తంగా ఉత్తమ మహిళల ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. ఆన్‌లైన్ ద్వారా ఎంపిక చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రస్థాయి లో నిజామాబాద్ జిల్లాకు చెందిన సురుకుట్ల ఝాన్సీకి ఉత్తమ ప్రతిభ పురస్కారం అందజేశారు. వ్యాపారంలో రాణిస్తుందున ఆమెను ఎంపిక చేశారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

అక్షరటుడే, ఆర్మూర్: సావిత్రి బాయి పూలే జయంతి సంద ర్భంగా ఆర్మూర్ రామ్ నగర్ కాలనీలోని సంఘ భవనంలో చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల ను సన్మానించారు. కార్యక్రమంలో ఆర్మూర్ చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం అధ్యక్షుడు డీవీఎస్ చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి ఆసూరి గోవిందరాజస్వామి, గౌరవాధ్యక్షుడు తిరునగరి సింహయ్య, అసూరి నరసింహ చారి, లింబగిరి స్వామి, కోశాధికారి తి రునగిరి దయాసాగర్, తిరునగిరి రవికాంత్, మానకొండూరు భాస్కర్, ప్రకాష్, నరేందర్ స్వామి, ఒల్లారం లక్ష్మీనారాయణ, రామస్వామి, నరేష్, తూప్రాన్ రఘు, తదితరులు పాల్గొన్నారు.

నాగంపేట్‌లో సావిత్రిబాయి పూలే జయంతి

అక్షరటుడే, మప్కాల్: సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరిం చుకుని నాగంపేట్ గ్రామ మహిళా సంఘం భవనంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యో గులుగా రాణిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ యువకులు ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు నల్ల వినయ్, కార్యకర్త నల్ల శ్రీకాంత్, బీఆర్ఎస్ కార్యకర్త బదనపల్లి ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి గంగాధర్ యాదవ్, పంచాయతీ కార్యద ర్శి గౌతమి, ఉపసర్పంచ్ పంతంగి మదన్ యాదవ్, కాంగ్రెస్ మండల ఇన్‌ఛార్జ్ కొల్వి శ్రీకాంత్, మహిళా సంఘం సీసీ విజయలక్ష్మి, అధ్యక్షురాలు నల్ల మంజుల, సీఏ నన్నెపు వనిత పాల్గొన్నారు.

కారేపల్లిలో ఉచిత వైద్య శిబిరం

అక్షరటుడే, భీమ్ గల్: మండలంలోని కారేపల్లిలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా బంజారా సేవా సంఘం గౌరవ అధ్య క్షుడు భూక్యా చంద్రు నాయక్ ఆదేశాల మేరకు, జిల్లా ఉపాధ్యక్షుడు తుక్కాజీ నాయక్ సారథ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. భీమ్‌గల్ అశ్విని రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి బంజారా సేవా సంఘం మండల అధ్యక్షుడు బాదావత్ శర్మ నాయక్ నేతృత్వం వహించారు. శిబిరాన్ని నాయకులు ప్రారంభించి, స్వయంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా అశ్విని హాస్పిటల్ వైద్య బృందం గ్రామస్థులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహిం చి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గిరిజన ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఇలాంటి శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. సేవా దృక్పథంతో ముందుకు వచ్చిన అశ్విని హాస్పిటల్ బృందానికి సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోతీలాల్ నాయక్, పాలక వర్గ సభ్యులు, తండా నాయక్ మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా అయోమయం

▶ పలువురి ఓట్లు గల్లంతు ▶ ఒక వార్డు ఓటర్లు మరో వార్డులో.. ▶ అభ్యంతరాలు స్వీకరిస్తున్న అధికారులు

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం అవుతోంది. ఇందులో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. దీంతో అధికారులు నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని ఓటరు జాబితాను విడుదల చేశారు. ఈ లిస్ట్ లో కొన్ని డివిజన్లలో ఓట్లు గల్లంతయ్యాయి. ఇతర జిల్లాల ఓట్లు ఉండడమే కాకుండా.. ఒక డివిజన్ ఓటర్లు మరో డివిజన్‌లో ప్రత్యక్షమయ్యారు. దీంతో నగరవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- అక్షరటుడే, ఇందూరు

నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 60 డివిజన్లు ఉన్నాయి. ఇందులో 3,44,756 ఓటర్లు ఉన్నారు. ముసాయిదా ఓటర్ లిస్టులో మాత్రం 3.90 లక్షల ఓటర్లు ఉన్నారు. ప్రధానంగా ఇతర జిల్లాలు, నియోజకవర్గాల ఓట్లు సైతం లిస్టులో కనబ డడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే బీజేపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దీనిపై కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. 36వ డివిజన్‌లో సుమారు 400 ఓట్లు గల్లంతయ్యాయి. 28వ డివిజన్‌లోని సుమారు వెయ్యి ఓట్లు మిస్ అయ్యాయి. మరో డివిజన్‌కు చెందిన 800 ఓట్లు 28వ డివిజన్ లిస్ట్‌లోకి వచ్చాయి. దీనిపై స్థానిక బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఇలా దాదాపు అన్ని డివిజన్‌లో ఓట్ల తారుమారు జరిగింది.

మీ ఓటు ఎక్కడుందో తెలుసుకోండిలా..

కార్పొరేషన్ పరిధిలోని ఓటర్లు తమ ఓటు ఎక్కడ ఉందో తెలుసుకోవడానికి ఎన్నికల సంఘం ప్రత్యేక యాప్ రూపొందించింది. ఇందులో వార్డు మ్యాపింగ్ చెక్ చేసుకునే అవకాశాన్ని కల్పించారు. మొదటగా ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ టీజీఎస్ ఈసీలో లాగిన్ కావాలి. అనంతరం ఓటర్ పోర్టల్‌పై క్లిక్ చేయాలి. తర్వాత డ్రాఫ్ట్ రోల్స్ అర్బన్ 2025 ను ఎంపిక చేయాలి. నాలుగో దశలో ఓటరు వివరాలు తెలుసుకోవాలి.

ఫిర్యాదు చేయొచ్చు

ఓటరు జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. ఓటు ఇతర డివిజన్‌లో మారితే వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయొచ్చు. దీనికోసం "గ్రీవెన్స్ మాడ్యూల్" పై క్లిక్ చేసి, మొబైల్ నంబర్‌తో రిజిస్టర్ అవ్వాలి. అనంతరం రైస్ గ్రీవెన్స్ ఎంపిక చేసి అవసరమైన ఆధారాలను అందజేయాలి. దీంతో అధికారులు ఓటు తప్పుగా నమోదు అయినా.. ఓటు మిస్ అయినా.. చర్యలు చేపడుతారు.

తప్పులను సవరిస్తాం

డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో తప్పులను గుర్తిస్తున్నాం. ఈనెల 10వ తేదీలోపు పరిశీలన చేసి సవరిస్తాం. ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదు. ఇప్పటికే అధికారుల బృందం సరి చేసే పనిలో నిమగ్నమైంది.

– దిలీప్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్

ఆర్మూర్‌లో తప్పుల తడకగా ఓటర్లజాబితా..

అక్షరటుడే, ఆర్మూర్: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇటీవల ఆర్మూర్ మున్సి పల్ అధికారులు విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితా తప్పుల తడకగా మారింది. పట్టణంలోని 6వ వార్డు పరిధిలో ని ఓటర్ల జాబితాలో ఏకంగా నిర్మల్ జిల్లా సోన్, నిజామాబాద్ నగరంలోని బోర్గాం (పి) ఓటర్ల పేర్లు నమోదయ్యా యి. పట్టణ పరిధిలోని గోల్ బంగ్లా ప్రాంతంలో ఓ ఇల్లు కూలిపోయింది. కాగా ఈ ఇంట్లో 18 మంది ఓటర్లు ఉన్నట్లుగా నమోదైంది. అలాగే 3వ వార్డు పరిధి లోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివసిస్తుండగా.. వారి ఓట్లు పక్కనే ఉన్న 19వ వార్డులో నమోదయ్యాయి. 19వ వార్డులోని జర్నలిస్టు కాలనీ ఓటర్ల జాబితాలో ఆ పక్కనే ఉన్న శాస్త్రినగర్ కాలనీ ఓట్లు నమోదయ్యాయి. దీంతో ఓటర్లు, వివిధ పార్టీల నేతలు ఓటర్ల జాబితాలో తప్పులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఆయా వార్డుల్లో బోగస్ ఓట్లను కనిపెట్టే పనిలో వివిధ పార్టీల నేతలు నిమగ్నమయ్యారు. ఆర్మూర్ నుంచి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి



1-1-26/12 JOURNALIST COLONY ARMOOR ఆర్మూరుnizamabad	19	
1-1-26/12/1 MAHALAXMI COLONY ARMOOR ఆర్మూరుnizamabad	19	
1-1-26/13 ANKAPUR BC COLONY ARMOOR ఆర్మూరుnizamabad	19	
1-1-26/14/2 Journalist Colony Armoor nizamabad	19	

ఓట్లను గుర్తిస్తూ అధికారులకు ఫిర్యాదులు అందజేస్తున్నారు. ఓటర్ల జాబితాలో తప్పులను సరి చేయాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఎంతైనా ఉందని వారు పేర్కొంటున్నారు. లేనిపక్షంలో పోలింగ్ సమయంలో తీవ్ర ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

అక్షరటుడే, భీమ్‌గల్: కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్ ఆదివారం మండలం లోని ముచ్కూర్ గ్రామంలో పర్యటించారు. ఈ మేరకు పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల గుండెపోటుతో మరణించిన నితిన్ కుటుంబ సభ్యులను, అలాగే అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ నాయకుడు బద్ది సందీప్ తండ్రి సుధాకర్ కుటుంబాన్ని ఆయన సందర్శించారు. మృతుల చిత్రపటాల వద్ద నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. పార్టీపరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన బొబ్బిలి రామకృష్ణ

అక్షరటుడే, నిజామాబాద్ సిటీ: నగరంలోని 2వ డివిజన్ బోర్గాంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ పరిశీలించారు. అనంతరం ఇందిరమ్మ గృహాల విషయమై లబ్ధి దారులతో మాట్లాడారు. అంబేడ్కర్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు వారి కమిటీ హాల్‌ను సందర్శించారు. అనంతరం డివిజన్ కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి రామకృష్ణను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బోర్గాం (కె) అధ్యక్షుడు రాజు, మట్ట రాము, నగేష్, నవీన్ గౌడ్, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రియుడితో కలిసి భర్తను హత్య చేయించిన భార్య..

అక్షరటుడే, నిజామాబాద్ క్రైం: వివాహేతర సంబంధం కారణంగా ఓ భార్య తన భర్తను హత్య చేసింది. మాక్లూర్ మండలం బోర్గాం(కె)లో చోటు చేసుకున్న ఘటన వివరాలను ఎస్సై తెలిపిన వెల్లడిం చారు. బోర్గాం(కె) గ్రామానికి చెందిన పల్లాటి రమేష్ (35)కు కొన్నేళ్ల క్రితం సౌమ్యతో వివాహం జరిగింది. అయితే ఆమెకు నందిపేట్ మండలం బాద్గుణకు చెందిన దిలీప్‌తో అక్రమ సంబంధం ఏర్పడింది. ఈ విషయం తెలిసిన భర్త రమేష్ పలుమార్లు భార్యను హెచ్చరించారు. దీంతో భర్తను అడ్డు తొలగించుకు నేందుకు ప్రియుడితో పన్నాగం పన్నింది. ఎలాగైనా మట్టుబెట్టాలని ప్రియుడు దిలీప్‌తో కలిసి ప్లాన్ వేసింది. ఈ క్రమంలో రూ.35వేలకు సుపారీ గ్యాంగ్ తో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో డిసెంబర్ 19న రాత్రి భార్య సౌమ్య తన భర్త భోజనంలో మత్తు మందు కలిపింది. దీంతో అతడు నిద్రలోకి జారుకున్నాడు. వెంటనే దిలీప్‌కు ఫోన్ చేయగా అతను సుపారి గ్యాంగ్ సభ్యుడికి ఫోన్ చేశాడు. కానీ వారు ఆ సమయంలో స్పందించకపోవడంతో తానే హత్య చేసేందుకు దిలీప్ సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో దిలీప్ తన తమ్ముడు అభిషేక్‌తో కలిసి సౌమ్య ఇంటికి వచ్చాడు. నిద్రలో ఉన్న రమేష్ ముఖంపై దిండు పెట్టి ఊపిరాడకుండా చేసి హత్య చేసి వెళ్లిపోయారు. అనంతరం ఉదయం సౌమ్య తన భర్త రమేష్ హార్ట్ ఎటాక్‌తో చనిపోయాడని రోదిస్తూ అందరినీ నమ్మించింది. ఈ సందర్భంగా అదేరోజు సాయంత్ర అంత్యక్రియలు సైతం పూర్తిచేశారు. కానీ ఈ విషయమై ఇజ్రాయిల్‌లో ఉంటున్న రమేష్ తమ్ము డికి అనుమానం రాగా తన భార్యతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయించాడు. దీంతో పోలీసులు విచారణ చేయగా మృతుడి భార్య సౌమ్య బండారం బయట పడింది. అనంతరం పోలీసులు హత్యలో పాల్గొన్న సౌమ్య, ఆమె ప్రియుడు దిలీప్, తమ్ముడు అభిషేక్‌లతో పాటు సుపారీ తీసుకున్న గ్యాంగ్ సభ్యులను అదు పులోకి తీసుకున్నారు. గ్యాంగ్‌లో మోసిన్ పరారీలో ఉన్నాడు. ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, మాక్లూర్ పీఎసీ ఎస్సై రాజశే ఖర్ కేసు ఛేదనలో పాల్గొన్నారు. నిందితులను పట్టు కున్న హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్, పీసీలు చందు, బాలాలింగం, రాకేశ్, రామకృష్ణ, శ్రీనివాస్, శ్రీకర్ గౌడ్, లక్ష్మీప్రసన్న, రచిత, బాబునాయక్, శ్రీకాంత్ గౌడ్, దత్తాద్రి గౌడ్, వెంకటస్వామి అభినందించారు.

ఎన్ఎస్ఎస్ వలంటీర్ల శ్రమదానం

అక్షరటుడే, ఎల్లారెడ్డి: పట్టణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో అడవిలింగాల గ్రామంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఆదివారం శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం, మండల పరిషత్ పాఠశాల, రోడ్ల పక్కన చెత్తాచెదారా న్ని వలంటీర్లు తొలగించారు. అడవి లింగాల సర్పంచ్ సంతోష్, పంచాయతీ కార్యదర్శి శంకరయ్య ఆధ్వర్యంలో జీపీ ట్రాక్టర్‌ను ఏర్పాటు చేసి తొలగించిన చెత్తను తరలించా రు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ చంద్రకాంత్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్మూర్ బాలికల ఉన్నత పాఠశాలలో స్వచ్ఛభారత్

అక్షరటుడే, ఆర్మూర్: పట్టణంలోని బాలిక ఉన్నత పాఠశాలలో ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాత్మ స్వ చ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్ ఆధ్వర్యంలో జంబి హనుమాన్ వద్ద ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో కార్యక్రమంలో భాగంగా పిచ్చిమొక్కలను తొలగించారు. కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గో పిరెడ్డి, స్వచ్ఛంద సంస్థ సభ్యులు సుంకె నిశాంత్, బొగడమీది ప్రశాంత్, గణేష్, చోలా రాకేష్, వేణు, జహీర్, నూకల ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

చాత్తాద శ్రీవైష్ణవ సంఘ సభ్యత నమోదు కార్యక్రమం

అక్షరటుడే, ఆర్మూర్: ఆర్మూర్ చాత్తాద శ్రీవై ష్ణవ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమా న్ని ఆదివారం నిర్వహించారు. పట్టణంలోని చాత్తాద శ్రీవైష్ణ సంఘ భవనంలో గౌరవ అధ్యక్షుడు తిరునగరి సింహయ్య ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు డీవీఎస్ చక్రవర్తి మాట్లాడుతూ.. ప్రతిఒ క్కరూ సభ్యత నమోదు చేసుకొని సంఘ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్ర మంలో సంఘం ప్రధాన కార్యదర్శి సూరి గోవిందరాజస్వామి, కోశాధికారి తిరునగరి దయాసాగర్, తిరునగరి రవికాంత్, ప్రచార కార్యదర్శి పెరంబుదూరి నరేంద్ర స్వామి, ప్రకాష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

అక్షరటుడే, నిజామాబాద్ సిటీ: నగరంలోని బోర్గం మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ను సంఘం ప్రతినిధులు ఆదివారం ఆవిష్క రించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ, మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సభ్యులు బంటు సుభాష్, పుప్పాల శోభ తదితరులు పాల్గొన్నారు.